జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
శుక్రవారం | 13 | మార్చి | 2026 ◆ పేజీలు : 9

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి .. మంత్రి సురేఖ

- మంత్రి చేతుల మీదుగా ఐడి కార్డ్ బహూకరణ

నల్లబెల్లి, మార్చి 12(ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై మండలంలోని సర్పంచులకు అవగాహన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలు, గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధానాలపై సర్పంచులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురికి మంత్రి కొండా సురేఖ

మిగతా 2 లో...

- గ్రామసభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి
- ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి
- దేశంలోనే ఆదర్శ గ్రామాలుగా తీర్చడానికి కృషి చేయాలి
- గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించాలి
- 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

ప్రజాసేవ చేయడమే... లక్ష్యంగా ముందుకు సాగాలి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ములుగు జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు స్త్రీ, శిశు సంక్షేమం, సెర్ప్, వైద్య, ఆరోగ్య, విద్యా సంక్షేమశాఖలు,పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన, క్రీడా శాఖలపై శిక్షణ తరగతులు నిర్వహించగా స్త్రీ, శిశు సంక్షేమం, వైద్యంపై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ దివాకర ప్రారంభించారు. జిల్లాలోని సర్పంచులకు,మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషిచేయాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటిలో భావించు కోవాలని,ప్రజాప్రతి నిధులు స్వార్థం కోసం పని చేయ కుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతి నిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని,పూర్తి స్థాయిలో సేవలు అందించినప్పుడే

మిగతా 2 లో...

ఆసుపత్రి వెనుక చెత్త కుప్పలు...

- కాలనీవాసుల ఆవేదన

పరకాల, మార్చి 12, (ప్రజాజ్యోతి): పరకాల పట్టణంలోని 10వ వార్డులో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతాలు నీరు చేరి చెత్తాచెదారంతో నిండిపోవడంతో స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న వైనాలవాడ ప్రాంతంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసరాలను కలుషితం చేస్తున్నాయని వారు చెబుతున్నారు. ఈ పరిస్థితుల కారణంగా అక్కడ నివసించే ప్రజలు రోజూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోవడంతో

మిగతా 2 లో...

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం ...

- సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం, మార్చి 12, ప్రజాజ్యోతి: గణపురం మండలంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలం నగరంపల్లి, మైలారం గ్రామాల్లో వెలగం రాజయ్య, చిలుక రంజిత్ ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...

ఆసుపత్రి వెనుక చెత్త కుప్పలు...

(మొదటి పేజీ తరువాయి...)

పందులు,కుక్కలు సంచరిస్తుండటం సాధారణమైందని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పాములు కూడా తిరుగుతుండటంతో కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లడానికే భయ పడుతున్నారని వారు పేర్కొన్నారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికా రులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పదేపదే కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం కావడంతో ప్రత్యేకంగా శుభ్రతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. చెత్తను తరచుగా తొలగించి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని కోరుతూ ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను వెంటనే తొలగించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భవి ష్యత్తులో చెత్త పేరుకుపోకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి .. మంత్రి సురేఖ

(మొదటి పేజీ తరువాయి...)

చేతుల మీదుగా అధికారిక ఐడి కార్డును బహుకరించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు సర్పంచులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు చేరవేయాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ ఓరుగంటి మాధురి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి కార్యక్రమాలను గ్రామంలో సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం ..

(మొదటి పేజీ తరువాయి...)

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేప డుతున్న ప్రజాహిత పథకాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా గృహం లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్ర దమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలి పారు. హౌసింగ్ పిడి లోకిలాల్ తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, నగరంపల్లి సర్పంచ్ కొడాలి హైమావతి ధనుంజయ యాదవ్ ఉప సర్పంచ్ ధంసాని శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి చందా నాగమణి మైలారం సర్పంచ్ బుక్య సమ్మయ్య , మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయ కులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

తరిగొప్పుల మార్చి 12 ప్రజాజ్యోతి : ఈరోజు తరిగొప్పుల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు భూక్యా శ్రీను గాయత్రి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా తరిగొప్పుల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తతండ సర్పంచ్ భూక్యా ధనుష్ నాయక్ ముఖ్యంగా పాల్గొని వధూవరులకు ఆశీస్సులు అందించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు పింగిళి జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి పోశయ్య, జుమ్లాల్ నాయక్, కొత్తతండ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోత్ టోల్యా, టీచర్ హరి, మాజీ సర్పంచ్ యాదయ్య, భూక్యా మహేశ్, భూక్యా చిన్న, భూక్యా సంతోష్, భూక్యా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజల గుర్తింపు లభిస్తుందని తెలిపారు.గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయ డానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటా యించిందని,మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని,ఆ నిధు లను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.గత రెండు ఏళ్ళుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోయిన గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం వెయ్యి మూడు కోట్ల రూపాయలు కేటాయించిందని,ఆనాడు చేసిన పనులకు కొంతమేరకు బిల్లులు చెల్లించగా ప్రస్తుతం 50కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఇటీవ లసర్పంచులకు ఐదురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సి లర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని,శి క్షణలో అవగాహన చేసుకున్న ప్రజా ప్రతినిధులు తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించ డానికి తొమ్మిది రకాల అంశాలనుపొందుపరచిందనివాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలు గా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీకి కోటి రూపాయలు,మరో రెండు గ్రామపంచాయతీ లకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు.మారు మూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీతక్క తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలె క్టర్ దివాకర మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమైందని,ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదా రులకు అందజేయడానికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. గతంలో వైద్య సేవలు పొందడానికి జిల్లా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే వారని నేడు ములుగు జిల్లాకు మెడికల్ కళాశాల రావడమే కాకుండా నర్సింగ్ కళాశాల ఏర్పాటు జరి గిందని, 15 మంది ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి ఇక్కడి కళాశాలలోనే వైద్య పట్టా పొందే అవకాశం దక్కిందని, ప్రతి ఒక్కరికి వైద్యం అనేది ఎంతో ముఖ్యమైనదని తెలిపారు.ప్రస్తుతం 60శాతం కేసులను పరీక్షించి ఇక్కడే వైద్య సేవలందిస్తున్నారని,గత మూడు నెలల క్రితం ఏకంగా రెండు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు శాస్త్ర చికిత్సలు చేసి విజయ వంతం చేశారని హర్షం వ్యక్తం చేశారు.దివ్యాంగులకు పెన్షన్ మంజూరు విషయంలో ప్రభుత్వం నూతనవిధానాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని ధ్రువీకరణ పత్రం స్థానంలో యుడిఐడి కార్డును ప్రవేశపెట్టడం జరిగిందని, దివ్యాంగులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు ఈ కార్డు తప్పనిసరిగా పొంది ఉండాలని అన్నారు.యుడి ఐడి కార్డుకోసం దివ్యాంగులు మీసేవ కేంద్రాల ద్వారా స్లాట్ రిజి స్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి గురువారం సామాజిక ఏరియా ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంప్ కు వైద్య పరీక్షకు హాజరుకావాలని తెలిపారు.క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు జరిగిన అనంతరం 30 రోజుల్లో యుడిఐడి కార్డు పోస్ట్ ద్వారా నేరుగా తమ చిరునామాకు చేరుతుందని అనంతరం పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా ప్రతి పీహెచ్ సిలో గ్రామీణప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జీ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మెన్ చింతనిప్పుల చంద్రకళ,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి,ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు తదిత రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడి పదవీ స్వీకారానికి తరలిన నాయకులు

వర్ధన్నపేట మార్చి 12, ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షు డిగా నియమితులైన కవ్వంపల్లి సత్యనా రాయణ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక మానికి గురువారం వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బయలు దేరింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూళ్ళ రవి మాట్లాడారు. ఎస్సీల అభి వృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. సీనియర్ నాయకులు, పార్టీకి విధేయులు అయిన కవ్వంపల్లి సత్యనారాయణ కి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఆయన నాయకత్వంలో ఎస్సీల సమస్యలు పరిష్కారం పొందడమే కాకుండా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో దళితుల జనాభా సుమారు 15 శాతం ఉన్నప్పటికీ వారికి 30 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించడం, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం, ఎస్సీ వర్గానికి నాలుగు మంత్రి పదవులు ఇవ్వడం వంటి చర్యలు వారి చిత్తశుద్ధిని చూపిస్తున్నాయని అన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎస్సీ వర్గాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తూళ్ళ రవి కోరారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

చెన్నారావుపేట మార్చి 12 (ప్రజా జ్యోతి) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులకు గురువారం పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు.పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్,సోషల్ స్టడీస్ పోలేపల్లి రవి, ఇటీవల మరణించిన తన కుమారుడు పోలేపల్లి జయంతి వర్ధన్ లక్కీ జ్ఞాపకార్థం ఈ వితరణ చేశారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్ తదితర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతిని కాంక్షించి, దాతృ త్వంతో ముందుకు వచ్చిన రవిని అభినందించారు. ఈ సాయం విద్యార్థులను చదు వుపై మరింత ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన పాప మ్మకు సత్కారం ఇదే క్రమంలో, ఇటీవల మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హెచ్.ఎం మానుపాటి పాపమ్మని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాసరెడ్డి, తన్వీర్ కౌసర్, మంజుల, నాన్ టీచింగ్ సిబ్బంది సునీల్, రాజశేఖర్, సంపత్, స్వామి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామీణుల సంక్షేమమే లక్ష్యంగా 'ఎన్నారై వాసవి అసోసియేషన్' చేస్తున్న సేవలు అభినందనీయం

- రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి
- గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే సంస్థ లక్ష్యం
- ఎన్నారై వాసవి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- పాఠశాలకు కంప్యూటర్, వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

దామెర/కోగిల్వాయి, మార్చి 12 (ప్రజాజ్యోతి): గ్రామీణుల సంక్షేమమే లక్ష్యంగా 'ఎన్నారై వాసవి అసోసియేషన్' చేస్తున్న సేవలు అభినందనీయమని రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఎన్నారై వాసవి అసోసియేషన్ డైరెక్టర్ దివాకర్ జంధ్యం సౌజన్యంతో హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిల్వాయి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే సంస్థ లక్ష్యమని ఎన్నారై వాసవి అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ ఆరోగ్య శిబిరంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులచే గుండె, ఛెస్ట్, దంత, ఆర్థోపెడిక్, కంటి సంబంధిత పరీక్షలతో పాటు బీపీ, షుగర్ మరియు రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఒక లక్ష రూపాయల విలువ గల ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల డిజిటల్ విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో పాఠశాలకు ఒక కంప్యూటర్‌ను అందజేశారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా వాటర్ ప్యూరిఫైయర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ సభ్యులు పవన్ రవ్వ మరియు శ్రీమతి దొడ్డ ప్రేమలత గారు ఆర్ఓ వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ దానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దివాకర్ జంధ్యం గారి సౌజన్యంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు కంప్యూటర్ సిస్టమ్, ప్రింటర్ రెండు లక్షల విలువ గల వస్తువులు అందజేయడంతో పాటు విద్యార్థుల సౌకర్యార్థం వెస్ట్రన్ టాయిలెట్ నిర్మించి ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనలు పొందారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఎన్నారై వాసవి అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. కోగిల్వాయి గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో 642 మందికి పైగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు అని వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలనే లక్ష్యంతో ఎన్నారై వాసవి అసోసియేషన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని గ్రామ పెద్దలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లో మరింతగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిత మహేందర్, ఉప సర్పంచ్ ప్రశాంత్, జంగిలి నాగరాజు, రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, ఎన్నారై వాసవి అసోసియేషన్ అధ్యక్షుడు బాపనపల్లి రమేష్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ తడకమల్ల ప్రవీణ్, సెక్రటరీ మహేష్ జెమిల్లా, జంధ్యం మధుకర్, జంధ్యం కరుణాకర్, సీనియర్ ఫిజీషియన్ డా. బండెల మోహన్ రావు, డా. కే. మల్లేశం, ఐఏంఏ వరంగల్ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ, టిఎస్ఏంసి మెంబర్ డా. వి. నరేష్, పిల్లల వైద్యులు డా. అశోక్ రెడ్డి, డా. శేషు మాధవ్, డా. అశ్విని, ఈఎన్టి వైద్యులు డా. సుదీప్, డా. నిఖిల్ కుమార్, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ వైద్యులు డా. ఆనంద్, డా. సకారం, డెంటల్ వైద్యులు డా. వికాస్, డా. స్నిగ్ధ, స్త్రీ వైద్య నిపుణులు డా. సిరి, డా. శివ భార్గవి, డా. ఎస్కే సమరిన్, మెడికల్ ఆఫీసర్ డా. రధ శృతి ప్రియ, రెడ్ క్రాస్ వైద్యులు డా. జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్ పాల్గొన్నారు. అలాగే రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, ఉపేందర్, జగదీశ్వర్, కల్పన, రమేష్, పోషాలు తదితరులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతనికి బిజెపి సమావేశం

ఎల్కతుర్తి మార్చ్ 12 (ప్రజాజ్యోతి) ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కరీంనగర్ మున్సిపాలిటీ మరియు సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నికల విజయోత్సవం సందర్భంగా కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేసి ఆంజనేయస్వామిని దర్శించుకుంటామని ఇచ్చిన మాట మేరకు ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ శక్తిపీఠం నుండి కొండగట్టు వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు ఈ పాదయాత్రలో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బండి సంజయ్ తో కలిసి పాదయాత్రగా వెళ్లి అంజన్న స్వామిని దర్శించుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి కనీసం పదిమందికి తగ్గకుండా మొత్తం 250 మంది కరీంనగర్ కు చేరుకొని పాదయాత్రలో చురుకుగా పాల్గొనాలని గ్రామ శక్తి కేంద్ర ఇన్చార్జీలకు బూత్ అధ్యక్షులకు మరియు సర్పంచులు వార్డు మెంబర్లుగా పోటీ చేసిన అభ్యర్థులకు సూచనలు చేశారు. కోసమెరుపుగా సూరారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తక్కలపల్లి సంపత్ రావు, కబడ్డీ సంపత్ రావు, ను భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు చేదురాల వెంకటేష్, మాజీ సర్పంచులు శ్యామల సురేష్ రెడ్డి, కుడితాడి రాజు, చల్ల రవీందర్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఠాకూర్ శాంసింగ్, సింగన బోయిన రాజు, అంబీర్ శ్రీనివాస్, బిట్ల లింగయ్య, చదిరం రాకేష్, కొలిపాక శ్రీనివాస్, వీరమల్ల కృష్ణారెడ్డి, బొక్కలపాటి కుమార్, కొమ్మిడి లచ్చిరెడ్డి, ముప్పు రమేష్, సల్పల కిరణ్, సిద్దు, గణబోయిన నాగరాజు, ఆర్.ఎం.పి రంజిత్, కనుకుంట్ల రమణాచారి, విద్యాసాగర్, తోట మల్లయ్య, అల్లి కుమార్, గొర్రె ప్రవీణ్, వడ్లకొండ రమేష్, గూడెం నాగరాజ్, నరెడ్ల శంకర్, సాతూరి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యో పాపం ఆంజనేయ

కాజిపేట, మార్చి12 (ప్రజాజ్యోతి) కాజీపేట మండలం మడికొండ గ్రామంలోని బురుజు వద్ద అతి పురాతన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం చాలా ప్రసిద్ధి చెందినది. ఈ ఆలయం లో భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించి వారి వారి మొక్కులను బట్టి స్వామి వారికి ఇష్టమైన చందనం వేసి మొక్కులు తీర్చుకునే వారు. ఇట్టి ఆలయాన్ని గత కొన్ని సంవత్సరాల క్రితం ఒక అభివృద్ధి కమిటీ పేరుతో కొంతమంది దాతలు ఆలయ ప్రాంగణాన్ని కొంత అభివృద్ధి చేశారు. ఇటీవల కాలంలో ఒక భక్తుడు స్వామి వారికి చందనం వేయ తలచి తన మొక్కును తీర్చుకునేందుకు ఆలయ పంతులు గారిని సంప్రదించగా వారు ఇక్కడ స్వామి వారికి చందనం వేయడం నిలిపి వేశామని ఒక వేల వేయాలి అనుకుంటే స్థానిక ఒక నాయకురాలు గారి అనుమతి తీసుకుని రావాలని చెప్పగా ఆ భక్తుడు చేసేదేమి లేక వేరే ఆలయం లో మొక్కును తీర్చుకోవడం జరిగింది. ఇది గమనించిన ప్రజా జ్యోతి రిపోర్టర్ ఆలయ పంతులు గారిని ప్రశ్నించగా నా చేతుల్లో ఏమీ లేదు అని వాపోయారు. ఆలయం లో స్వామి వారికి మొక్కులు చెల్లించుకోవాలంటే స్థానిక నాయకురాలు అనుమతి దేనికోసం అని అది ఏమైనా వాళ్ళ సొంత గుడి కాదు కదా అని ఊరులో ప్రజలు చర్చించుకోవడం కొసమెరుపు. ఏది ఏమైనా స్వామి వారికి చందన అభిషేకం దూరం చేసిన ఆ నాయకురాలు తీరు పై పలు విమర్శలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా ఆలయం లో చందన అభిషేకాలు మొదలు పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ముగిసిన అగ్రికల్చరల్ కాలేజీ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం

- రైతు సదస్సుకు విశేష స్పందన

దామెర/పులుకుర్తి, మార్చి 12 (ప్రజాజ్యోతి): అగ్రికల్చరల్ కాలేజీ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ఘనంగా ముగిసింది. అగ్రికల్చరల్ కాలేజీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం – ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దామెర మండలం పులుకుర్తి గ్రామంలో గత ఏడు రోజులుగా (మార్చి 6 నుండి 12 వరకు) నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం గురువారం విజయవంతంగా ముగిసింది. ముగింపు రోజున విద్యార్థులు నిర్వహించిన "రైతు సదస్సు" మరియు వ్యవసాయ ప్రదర్శన స్థానిక రైతులను విశేషంగా ఆకట్టుకుంది.

అత్యాధునిక నమూనాల ప్రదర్శన: ఈ రైతు సదస్సులో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వ్యవసాయ రంగంలో వస్తున్న వినూత్న మార్పులపై వివిధ నమూనాలను ప్రదర్శించారు. ముఖ్యంగా అధిక సాంద్రత సాగు పద్ధతి, హైడ్రోపోనిక్స్, గ్రీన్‌హౌస్ సాగు, సమగ్ర వ్యవసాయ పద్ధతులు, పశుసంవర్ధక నమూనాలు, పుట్టగొడుగుల పెంపకం. నేల నమూనాల సేకరణ, ఎరువుల యాజమాన్యం, వివిధ రకాల మల్చింగ్ పద్ధతులు. సస్యరక్షణ చర్యలు (పురుగులు మరియు తెగుళ్ల నివారణ) వంటి అంశాలపై రైతులకు ప్రత్యక్షంగా వివరించారు.

మేధావుల సూచనలు – క్షేత్రస్థాయి పరిశీలన: ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అసోసియేట్ డీన్ డా. వి. రవీందర్ నాయక్, టి ఆర్ వి కే కోఆర్డినేటర్ డా.ఎ. విజయభాస్కర్, ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు డా. ఎం.మధు, డా. పి.గోన్యా నాయక్ గారు ఎన్.ఎస్.ఎస్ ప్రాముఖ్యతను మరియు వ్యవసాయ అవగాహన సదస్సుల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు (ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు) తమకు కేటాయించిన గ్రామాల్లో పర్యటించినప్పుడు గమనించిన రైతుల సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. స్థానిక అగ్రికల్చరల్ ఆఫీసర్ ఎ.రాకేష్ పులుకుర్తి గ్రామ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా, సాయిల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. రాజు ఎరువుల యాజమాన్యం మరియు అంతర పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.

ముగింపు వేడుక మరియు సన్మానం: శిబిరం విజయవంతమైన సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలో డా. ఆర్. ఉమారెడ్డి (ఏ డి ఆర్, ఆర్ ఏ ఆర్ ఎస్ వరంగల్), అసోసియేట్ డీన్ డా. వి. రవీందర్ నాయక్, టి ఆర్ వి కే సమన్వయకర్త డా. ఎ. విజయభాస్కర్ ఇతర శాస్త్రవేత్తలు మరియు ఎన్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. బి. రాజు, శ్రీమతి కె. గోపిక పాల్గొన్నారు. ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన గ్రామస్థులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ పి. స్వరూప, గ్రామ పెద్ద పెంచల రాజు, ఉపసర్పంచ్ జయత్ లక్ష్మి, కారోబార్ ఆనంద్, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరి సహకారంతో ఈ ఏడు రోజుల శిబిరం అత్యంత ప్రయోజనకరంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

శాయంపేట మార్చి 12 ప్రజా జ్యోతి: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్పెషలిస్ట్ వైద్యులు ఆర్ బి ఎస్ కే వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్స పొందాలని ఆయన సూచించారు. 99 రోజుల ప్రణాళికలో ప్రజలకు ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. మండల కేంద్రంలో బీపీ పేషెంట్లు 1633 క్యాన్సర్ పేషెంట్లు 34 షుగర్ పేషెంట్లు 690, 184 కాన్పులు హెచ్ బి పి పేషెంట్లు 342 మంది ఉన్నట్టు తెలిపారు.వీరందరికీ ఉచితంగా ప్రభుత్వమే మందులను సరఫరా చేస్తున్నదని గుర్తు చేశారు.వీటన్నిటికీ ఖర్చు 1 కోటి 35 లక్షలు అవుతున్నదని తెలిపారు. బాలికలకు గర్భసంచి క్యాన్సర్ రాకుండా ఫ్రీగా క్యాన్సర్ ఇంజక్షన్ ఇస్తున్నామని అన్నారు. నెలకు రెండు సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే తన బీపీని చెక్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డీ.ఎమ్.ఎచ్.ఓ డా. అప్పయ్య మండల మెడికల్ ఆఫీసర్ సాయి కృష్ణ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి నాయకులు రవీందర్, భాస్కర్,రవిపాల్,ప్రకాష్ రెడ్డి రమేష్ ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదు..?

- కాంగ్రెస్ యువ నాయకుడు గోడిశాల అర్జున్ గౌడ్

ఎల్కతుర్తి మార్చ్ 12 (ప్రజా జ్యోతి) మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే నైతిక హక్కు బిజెపి నాయకులకు లేదని కాంగ్రెస్ యువ నాయకుడు గోడిశాల అర్జున్ గౌడ్ అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ సారాధ్యంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతుంటే అది చూసి ఓర్వలేని బిజెపి నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారు. ఇప్పటికే నాలుగు కోట్ల రూపాయలతో జంక్షన్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మూడు కోట్లకు పైగా ఖర్చుతో అతి త్వరలో తహసిల్దార్ భవనం రూపు దిద్దుకోబోతోంది. కోర్టు కూడా మంజూరు చేశారు. అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయి త్రిబుల్ ఐటీ కూడా వచ్చే సంవత్సరం తీసుకురావడానికి చర్చలు జరుపుతున్నారు. ఎల్కతుర్తి మడిపల్లె రోడ్డు నిర్మాణానికి ఇటీవల 13 కోట్లు మంజూరు అయ్యాయి. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి అయి ఉండి బండి సంజయ్ మండలానికి నిధులు ఏమైనా తీసుకొచ్చాడా..? అని తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

శాయంపేట మార్చి 12 ప్రజా జ్యోతి : మండలంలోని రాజు పల్లి గ్రామానికి చెందిన గజ్జెల నరసమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో పరమపదించారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధుకర్ రావు రాజు బలయ్య రామ్ శెట్టి లక్ష్మారెడ్డి లింగారావు మాధవరావు సృజన్ లావుడ్య రవీందర్ తదితరులు మాజీ ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

శాయంపేట మార్చి 12 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రామ కమిటీ ఎన్నికైనట్టు మండల పార్టీ అధ్యక్షుడు తూదిపాల బుచ్చిరెడ్డి తెలిపారు. మండలంలోని మాందారి పేట గ్రామానికి చెందిన కోరే లలిత అధ్యక్షురాలుగా,మిద్యపాక మాధవి ఉపాధ్యక్షురాలుగా, ప్రధాన కార్యదర్శి బడుగు సునీత కోశాధికారి కూతురు నీలమ్మ, సహాయ కార్యదర్శిగా వల్లపు శిరీష ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ప్రకాష్ రెడ్డి మారేపల్లి రవీందర్ కుమారస్వామి నిమ్మల రమేష్ కొమ్ముల భాస్కర్ ఉప సర్పంచ్ రావుల శ్రీను పైడి అశోక్ కొమ్ముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా.. ఇద్దరికీ తీవ్ర గాయలు

ఆత్మకూరు / పెద్దాపూర్, మార్చి 12 (ప్రజాజ్యోతి): ప్రమాదకరమైన మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆత్మకూరు మండలం పెద్దాపూర్ శివారులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా జంగాలపల్లికి చెందిన నాగరాజు కారు నడుపుతూ ఆత్మకూరు పెద్దాపూర్ మీదుగా వరంగల్ వెళ్తుండగా మార్గ మధ్యలో పెద్దాపూర్ శివారులో ప్రమాదాకరమైన ములమలుపు వద్ద నాగరాజు నడుపుతున్న కారు అదుపు తప్పి బోల్తాపడడంతో కారు నడుపుతున్న నాగరాజుకు, కారులో ఉన్న కొమరమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలు కావడంతో ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రాయపర్తి మార్చి 12 ప్రజా జ్యోతి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ – వెంకటేశ్వరపల్లి గ్రామంలోశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు – ఉషారాణి దంపతుల 50 వ వివాహ వార్షికోత్సవ వేడుకలలో ఈ కార్యక్రమంలో పాల్గొని వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల పార్టీ నాయకులు, నియోజకవర్గ పార్టీ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారూ.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

గణపురం ప్రజాజ్యోతి మర్చి 12 గణపురం మండల కేంద్రానికి చెందిన దుర్గం రవి గౌడ్ మల్లికాంబల కుమారుడు శ్రీకాంత్ గౌడ్ అబిజ్ఞాల వివాహ మహోత్సవానికి గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదీనేని అశోక్, గణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎండి షమా పాష ,ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ మార్చి 12 (ప్రజాజ్యోతి) హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" అవగాహన సదస్సుకు హాజరైన మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ చాహత్ భజపాయి గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో భోజనం చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లాలోని గ్రామాల సర్పంచులు, పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్లు, జి.డబ్ల్యూ.ఎం.సి కార్పొరేటర్లు హాజరయ్యారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తొలి సెషన్ నిర్వహించగా, అనంతరం అధికారులు కలెక్టరేట్ ప్రాంగణంలో భోజన ఏర్పాట్లు చేశారు. మహిళా ప్రజాప్రతినిధులతో కలెక్టర్ స్నేహపూర్వకంగా మమేకమై మాట్లాడి వారితో కలిసి భోజనం చేయడం పట్ల మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కలిసి నిలుచుని భోజనం చేశారు. అదనపు కలెక్టర్ రవి సహా ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

హలో విద్యార్థి... ఛలో హైదరాబాద్

- రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట మార్చి 12 (ప్రజా జ్యోతి) నర్సంపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంఘం నాయకులు, విద్యార్థినులతో కలిసి కాలేజీ విద్యార్థుల కన్నీటి చదువులపై హలో విద్యార్థి... ఛలో హైదరాబాద్ రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల ఫీజుల రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫీజు పోరు దీక్ష గోడ పత్రికలను ఆవిష్కరించారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బీసీ విద్యార్థి సం ఘం ఆధ్వర్యంలో ఈనెల 15న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విద్యార్థి ఫీజు పోరు దీక్ష చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు విద్యార్థుల ఫీజుల బకాయిలను విడుదల చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఉన్నత విద్యను చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను సకాలంలో చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఖాళీగా ఉందని కల్లబొల్లి మాట లు చెబుతూ మాట దాటవేస్తుందని అన్నారు. ఈనెల 16 నుండి జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యార్థుల బకాయిలను పూర్తిగా విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభు త్వం కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు విడుదల చేస్తూ విద్యార్థుల ఫీజు బకాయలు చెల్లించకుండా నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ కార్యక్రమాల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి విద్యార్థులకు విడుదల చేయడానికి 7వేల కోట్లు లేవా అని ప్రశ్నించారు. వి ద్యార్థుల ఫీజుల బకాయిలను సకాలం లో విడుదల చేయక పోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల ఏంతగానో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి విధ్యార్థుల ఫీజు బకాయిలను ఈ బడ్జెట్ సమావేశాల్లో పెట్టి వెంటనే విడుదల చేయాలని ఈనెల 15న ఇందిరాపార్క్ వద్ద జరిగే విద్యార్థుల ఫీజు పోరు దీక్షలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం వ రంగల్ జిల్లా కార్యదర్శులు కురిమిల్ల రమేష్, బోనగాని రవీందర్ నర్సంపేట పట్టణ కార్యదర్శులు శీరం శెట్టి రాజేందర్ పెరక, గాండ్ల శ్రీనివాస్ బీసీ సంక్షే మ సంఘం నాయకులు గుంటుక రా జ్ కుమార్, బోల్ల రవీందర్, కొప్పుల శేషు, బిక్షపతి, శేఖర్ లతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

- కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్న నాయకులు

వెంకటాపురం,మార్చి 12 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు..ములుగు జిల్లా వెంకటాపురం మండలం బీసీ మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బొల్లె నరసింహారావు ఇంటి వద్ద నుండి,బొల్లె సీతమ్మ ఇంటి వరకు 20 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఏజెన్సీ గ్రామాల్లో మట్టి,కంకరతో ఉన్న అంతర్గత మార్గాలన్నీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సీసీ రోడ్లుగా నిర్మాణం చెందుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందని తెలిపారు.త్వరలో జరిగే రెండో దశ ఇందిర ఇండ్ల మంజూరిలో నిరుపేదలను గుర్తించి వారికి లబ్ధి చేకూరే విధంగా చూస్తామని పేర్కొన్నారు.విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని పేదవాడి సొంతింటి కల నెరవారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిదెం సాంబశివరావు,యువ నాయకులు బాలసాని వేణు,ఉప సర్పంచ్ బొల్లె వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు తాటి నాగేశ్వరరావు,బద్ది ఉష,కాంట్రాక్టర్ బాలసాని మధుసూదన్,నాయకులు మట్టి మల్లయ్య,గగ్గూరి రమేష్,అంగాల వెంకటరత్నం,ఝాన్సీ,గుండమల్ల కిరణ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

- పెండెం లక్ష్మీ రామానంద్

నర్సంపేట మార్చి 12(ప్రజా జ్యోతి) నర్సంపేట అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎస్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండం శ్రీ లక్ష్మీ రామానంద్.వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,మున్సిపల్ కౌన్సిలర్స్.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా నిర్వహిస్తున 99 రోజుల ప్రగతి ప్రణాళికను ప్రతి ఒక్కరం విజయవంతం చేయాలని కోరారు..నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పిలుపు మేరకు ప్రతిరోజు తాము మున్సిపల్ కౌన్సిలర్లతో తమ తమ వార్డుల్లో పర్యటించడం జరుగుతుందని.. వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించుటకై నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో నర్సంపేట పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని.. అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు.. అదేవిధంగా ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి..అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు..ప్రభుత్వ పథకాలను,సేవలను ప్రజల వద్దకు నేరుగా తీసుకువెళ్తామని క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు.99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్స్ తో కలిసి సమన్వయంతో కార్యచరణను అమలు చేస్తూ విజయవంతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి,ఎలకంటి విజయ్, అయూబ్ ఖాన్, పొన్నాల నరసింహ,ముత్తినేని వెంకన్న, భూక్యా మాతృ రాథోడ్,ఏపూరీ శ్రీనివాస్,కొత్తకొండ మేఘన, కొంపెల్లి వీణ, వేముల సంధ్య,పొన్నాల మనిషా,దొంగల రజిత, చీకటి స్వరూప,ఇస్లావత్ రమా,శ్రీరామోజు రోజా,బాణాల ప్రసన్న,వేల్పుల శ్రీలత పాల్గొన్నారు.

పది తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- మండల విద్యాశాఖ అధికారిని పొడెం మేనక

మంగపేట మార్చి 12 ప్రజా జ్యోతి: మండలంలో ఈనెల 14 నుండి జరుగనున్న పదవ తరగతి పరీక్షలకు పరీక్ష కేంద్రాలు సిద్ధం చేశామని మండల విద్యాశాఖధికారిని పొడెం మేనక ఒక ప్రకటనలో తెలిపారు.పది పబ్లిక్ ఎగ్జామినేషన్ 2025-26 సంవత్సరానికి మండల వ్యాప్తంగా మొత్తం 378 మంది విధ్యార్థులు పది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ఇందులో జడ్పీహెచ్ఎస్ రాజుపేట సెంటర్ నందు 95 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ మంగపేట నందు 133 మంది, జడ్పీ హెచ్ఎస్ కమలాపురం సెంటర్ నందు 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. పది పరిక్షలు రాయబోతున్న విధ్యార్థులకు మండల విద్యాశాఖ తరుపున అల్ ది బెస్ట్ చెప్పారు.పరీక్షా కేంద్రాలలోని ప్రతి రూములో గాలి, సరైన వెలుతురు త్రాగునీరు మరియు విద్యార్థులకు మూత్రశాలలు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటారని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఉదయం 8:30 వరకు హాజరుకావాలని తెలియజేశారు.

గడ్డి మందు తాగి వివాహిత మృతి

మహాముత్తారం,మార్చి 12.ప్రజాజ్యోతి గడ్డి మందు తాగి వివాహిత మరణించిన ఘటన జరిగింది.ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని స్తంభంపల్లి పికే కు చెందిన నల్లవేని అమృత తన కూతురును లక్ష్మీని రేగొండ కు చెందిన ఎడ్ల సురేష్ కు ఇచ్చి 20 సంవత్సరాల క్రితం వివాహం చేశారు.వివాహం అనంతరం లక్ష్మీ తన భర్తతో కలిసి తన తల్లి ఇంటి వద్ద ఉంటూ వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. బుధవారం లక్ష్మీ వారు మిరప తోటలో పని ఉందని కూలీలను తీసుకొని వెళ్ళింది తన భర్త సురేష్ పని వద్దకు ఆలస్యంగా రావడంతో ఇద్దరి మధ్య గొడవ జరుగగా సురేష్ లక్ష్మీని కూలీల ముందు కొట్టడంతో అవమానం భరించలేక పక్కనే ఉన్న గడ్డి మందును సేవించగా చికిత్స నిమిత్తం లక్ష్మిని పరకాల్లోని ప్రైవేట్ హాస్పిటల్లోకి చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం 8 గంటలకు మరణించింది.లక్ష్మీ చావుకు కారణం అయిన ఆమె భర్త ఎడ్ల సురేష్ పై లక్ష్మీ తల్లి నల్లవేణి అమృత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ పేర్కొన్నారు.

చర్చిలకు నిధులు మంజూరు పట్ల హర్షం

మహాముత్తారం,మార్చి 12. ప్రజా జ్యోతి కాటారం మండల కేంద్రము లోని రివైవ్ చర్చి అభివృద్ధి కొరకు 20 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసి న ఐటి మంత్రి శ్రీధర్ బాబుకు రివైవ్ చర్చి పాస్టర్ సురేష్ కృతజ్ఞతలు తెలిపా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సరియి న వసతులు లేక ఇబ్బంది పడుతూ పలుమారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఈసారి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.దీనిని జీర్ణయించుకోలేని కాటారం సబ్ డివిజన్ కమిటీ పెద్దలు తనపై లేనిపోని ఆరోపణలు చేసి నిధులను అడ్డగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గత 15 సంవత్సరాల క్రితం కూడా మంథని డివిజన్ కు కోటి యాభై లక్షల నిధులు శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేయడం జరిగినది అప్పుడు పొందుకున్న వారు మరల ఇప్పుడు ఉన్న కమిటీతో సహకరించి ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇందులో కూడా రాజకీయాలు చేయడం భాధకరమన్నారు.అవసరత ఉన్నవారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే ప్రభుత్వం ఖచ్చితంగా సహాయం చేస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన అనిల్ రెడ్డి

మహా ముత్తారం,మార్చి 12. ప్రజాజ్యోతి ములుగుపల్లి గ్రామ పంచాయితీలోని దుంపిల్లపల్లి బొగ్గులపల్లి అంగన్వాడీ కేంద్రాలను ఎనిమిదవ వార్డు మెంబర్ అనిల్ రెడ్డి గురువారం సందర్శించారు.పిల్లలకు అందించే ఆహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.బోజన సమయంలో పిల్లలతో కలిసి భోజనం చేశారు. పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని అన్నారు.

నిషేధిత గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్టు

చిట్యాల(ప్రజా జ్యోతి) మార్చి 12, జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సీసీఎస్ టీం, స్థానిక పోలీసులు బుధవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు శివాజీ చౌక్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్ పై అనుమానాస్పదంగా వెళుతున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 1 కిలో 300 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు సుమారు గంజాయి విలువ 65 వేల రూపాయలు.నిందితుల వద్ద నుండి ద్విచక్ర వాహనాన్ని సెల్ ఫోన్ న్ను సీజ్ చేశారు. నిందితులు మండలంలోని చల్లగరిగే గ్రామానికి చెందిన పోతుల నర్సింగరావు, పల్లెర్ల మధుకర్ లపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాలను పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపడుతున్నారని అన్నారు నిషేధిత మాదకద్రవ్యాల విక్రయాలు లేదా రవాణా గురించి టోల్ ఫ్రీ నెంబర్ 8712658111 కు తెలియజేయాలని కోరా రు. సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై ప్రత్యేకంగా కొనసాగుతుందని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా సమాచారం అందించాలని కోరారు అనంతరం ఎస్సై పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు సమాచారాన్ని అందించాలని వారు కోరారు.

క్రీ.శే.కామ్రేడ్ కూసం రాజమౌళి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి

- రాజమౌళి సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాలలో నిలిచి పోతాయి
- ఎల్గుర్ రంగంపేట గ్రామస్తులు అభిమానులు

సంగెం,మార్చి12(ప్రజాజ్యోతి):గంగాధేవిపల్లి గ్రామ అభివృద్ధి ప్రధాత క్రీ.శే.కూసం రాజమౌళి సేవలు మ రువలేనివి అని ఎల్గూర్ రంగంపేట్ గ్రామానికి చెందిన అభిమానులు, ప్రజా ప్రతినిధులు తమ ప్రగాఢ సంతా పం ప్రకటించారు.గ్రామస్థులు కలిసి విప్లవ భావజాలంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన అమరుడు కూసం రాజమౌళి మరణానికి ఐదవ రోజు ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన పార్టీకి,జిల్లాకు గ్రామానికి చేసిన ఆభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ,ఆయనతో ఉన్న అనుబంధాన్ని భావోద్వేగంగా స్మరించారు.రాజమౌళి గంగాదేవిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టడంలో చేసిన కృషి గురించి అభిమానులు గర్వంగా పేర్కొన్నారు.ఆయన చూపిన అభ్యుదయ మార్గాన్ని కొనసాగిస్తామని సంకల్పం వ్యక్తం చేస్తూ పుష్పాంజలి ఘటించి జోహార్లు అర్పించారు.అమరుడు రాజమౌళి సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాలలో నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజమౌళి అభిమానులు బందేలా రమేష్ బాబు,పెద్దగోని లక్ష్మీ నారాయణ,డీలర్ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుండలు ఎన్ని చేసినా.. కూటికి కటకటే

- మా వృత్తికి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలి... దుంపేటి రవి మండల కుమ్మరుల సంఘం అధ్యక్షుడు

నల్లబెల్లి, మార్చి 12 ప్రజా జ్యోతి : కుండల తయారీలో కుమ్మరి పాత్ర వెల లేనిది గతంలో పండుగ వచ్చిందంటే గ్రామాల్లో మట్టి పాత్రలు, కుండలు కొనేవారు. ప్రస్తుతం మారిన సాంకేతిక పరిజ్ఞానంతో స్టీలు, రాగి, కంచు, ప్లాస్టిక్ పాత్రలకు గిరాకీ పెరిగింది. దీంతో కుమ్మరులు తయారు చేస్తున్న మట్టి కుండలకు ఆదరణ తగ్గింది. మట్టి కుండలు తయారు చేస్తున్న కుమ్మరులుబతుకుల్లో వెలుగు లేకుండా పోతోంది.ఒకప్పుడు మండలంలో 250 కుటుంబాలు కుమ్మరి వృత్తిలో కొనసాగేవారు. ప్రస్తుతం 10 కుటుంబాలు మాత్రమే ఈ వృత్తి కొనసాగిస్తున్నారు. మండలంలోని కొండాపూర్ రుద్రగూడెంలో రెండు కుటుంబాలు గుండ్ల పహాడ్ లో మూడు కుటుంబాలు నారక్క పేట రేలకుంట నల్లబెల్లిలో ఒక కుటుంబం కుమ్మరి వృత్తిలో జీవనం సాగిస్తున్నాయి గతంలో పల్లెల్లో ఎక్కడ చూసినా వంట చేసేది మొదలు,నీరుతెచ్చుకునేందుకు కూడా కుండలు వాడే వారు.మనిషి పుట్టుక, పెళ్లి, చావు, దైవ కార్యక్రమాల్లో కుమ్మర ఉత్పత్తులు కుండలు 'గురుగులు కూరవండు కోవటానికి ఎసులలు అటికెలు నీటి నిలువకు తొట్టిలు రంజాన్‌లు, 'కడువలు' పెళ్ళిలో ఐరేని కుండలు వినియోగిస్తారు. మానవ మనుగడలో మట్టి పాత్రలు ప్రధాన పాత్ర పోషించాయన్నది చారిత్రిక సత్యం. ఇందుకు "మొహంజదారో", 'హరప్ప మెసపుటోనియా', సిందూ నాగరికత అధ్యయనాల్లో వెల్లడైంది.ఆధునిక కాలంలో నూతన గృహ ప్రవేశం, భూమి పూజ, దేవతలకు సమర్పించే బోనా లు మొన్నగు శుభ, దైవ కార్యక్రమాల్లో కుమ్మర కుండలు ఉపయోగిస్తారు. మానవ జాతి మనుగడకు నాగరికత సంస్కృతికి కుమ్మర కుండకు విడదీయ లేని సంబంధం వుంది. మట్టిని నమ్ముకొని మానవాళి మనుగడ కొరకు పర్యావరణ రక్షణకు కవచంగా నిలిచిన కుమ్మర కుల వృత్తి ఉనికిని కోల్పోయే స్థితిలో వుంది. మానవ నాగరికతకు తొలిమెట్టు కుమ్మరి కుండ ఆయువు పట్టుగా నిలిచిన మానవ చరిత్ర సంస్కృతి వారసత్వ ఆవశేషాల అధ్యయనానికి దోహదపడే కుమ్మర వృత్తి అంతరించే దశకు చేరుకుంది మానవాళికి ఆహారాన్ని వండుకోవడానికి వంట పాత్రలు సమకూర్చి మానవ జాతికి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించి ప్రజా ఆరోగ్యానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతినిధిగా నిలిచిన వృత్తి కుమ్మర వృత్తి ప్రస్తుత కాలంలో కుమ్మరకార్మికులకు ఉపాధి లేక దుర్భరమైన జీవితాలు వెల్లదీస్తున్నారు దీంతో వృత్తిపై ఆధారపడి జీవించే వారి బతుకులు గుడ్డిలో మెల్ల అన్న చందంగా ఉన్నాయి. ఉగాది పండుగ ముందు ఊరురా వెళ్లి కుండలు విక్రయించుకొని జీవనం సాగించేవారు వీటిని నగదు లేదా ధాన్య రూపంలో మార్పిడి చేసుకునేవారు మారుతున్న కాలంలో కుమ్మరులకు ఉపాధి కష్టంగా మారింది. ప్లాస్టిక్, అల్యూమినియం పాత్రలు పెరగడంతో గతంలో ఉన్నమట్టిపాత్రలు వినియోగం పూర్తిగా తగ్గింది. ఎండాకాలంలో మాత్రమే కొంతమేర మట్టికుండలకు గిరాకీ ఉంటోంది. మట్టి పాత్రలలో నింపిన నీటిని తాగడం వల్ల దప్పిక కూడా తగ్గుతుందని చలివేంద్రాలలో మట్టి పాత్రలోనే ఇప్పటికీ వినియోగిస్తున్నారు కానీ యాంత్రికపరమైన వస్తువుల తయారుచేసిన కూలర్ల కంటే మట్టి పాత్రలే శ్రేయస్కరమని ఆరోగ్య నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు వేసవి రాగానే మట్టి పాత్రలు గుర్తుకొస్తాయి ప్రస్తుతం అక్కడక్కడ కుండల వ్యాపారం దర్శనమిస్తుంది నిత్యావసరాల తరహాలోనే వీటి ధరలు కూడా పెరిగాయి ప్రస్తుతం మట్టి పాత్రలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి క్రయ విక్రయాలు సాగిస్తున్నారు రవాణా చార్జీలు విపరీతంగా పెరగడం వల్ల తాము కూడా ఈ పాత్రలకు ధరలు పెంచాల్సి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు దీంతో వేసవిలో అమ్ముకొన్నమట్టి కుండలతో ఏడాది పొడవునా జీవనం సాగిస్తున్నారు.కుమ్మరులు వృత్తిని వదిలేసి వ్యవసాయ కూలీలుగా, దుకాణాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం చేతి వృత్తిదారులకు ఆర్థికసహాయం చేస్తున్నామనీ, వారి జీవితాల్లో వెలుగును నింపుతామని ప్రకటనలు ఇస్తున్నారే తప్ప ప్రభుత్వం వలన ఒరిగింది ఏమి లేద నీవాపోతున్నారు. రోజ ంతా కష్టపడి కుండలు తయారు చేస్తే, రూ. వంద కూడా గిట్టుబాటు కావడంలేదంటున్నారు. గతంలో చెరువు నుంచి మట్టి తెచ్చుకునే వారు.తయారీ ఖర్చు తక్కువగా ఉన్నా, గిరాకీ ఉండేది. ప్రస్తుతం మట్టి కుండలు వాడే వారే కరువయ్యారు. దీంతో రోజు కూలీ కూడా గిట్టడంలేదనిఆవేదన చెందుతున్నారు ఏది ఏమైనా దశాబ్దాల కాలం పాటు ఉపయోగపడే మట్టి పాత్రలు నేడు కాలగమనంలో కను మరుగయ్యాయని చెప్పడంలో సందేహమే లేదు.మండలం మొత్తంలో 200 కుటుంబాలు ఉన్నాయని ఆదరణ కోల్పోతున్న కుమ్మరి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని కుమ్మరి వృత్తిని గుర్తించి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని వృత్తిలో కొనసాగుతున్న వారికి ఆర్థిక పరంగా సాయం చేయాలని సాంకేతిక పరంగా మారుతున్న కాలానికి అనుగుణంగా ఇప్పుడు వస్తున్న యంత్రాలను ప్రభుత్వం ఆర్థికంగా తమకు అందజేయాలని నాగరాజు పల్లి చెందిన త్యారాల రమేష్ కోరారు..

దుంపేటి రవి అధ్యక్షుడు (మండల కుమ్మరుల (శాలివాహన) సంఘం

ప్రభుత్వం కుమ్మర వృత్తికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. కుండలు కాల్చడానికి, వాము బట్టీలు పెట్టుకోవటానికి స్థలము సమకూర్చాలి. చెరువుల్లో నుండి కుమ్మరి మట్టిని ఉచితంగా తీసుకోవడానికి ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు అమలుకు నోచుకోకపోవడం వల్ల కుమ్మర మట్టిని పొందడంలో కుమ్మర వృత్తి దారులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మట్టి సేకరణ తదితర ముడి సరుకులు తమ ఉత్పత్తులకు స్టోరేజ్ వసతి అదవుల నుండి ఉచితంగా కలప, వాము కాల్చడానికి పొరక తీసుకోవడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రెవిన్యూ అటవీ శాఖ అధికారులు అమలు చేసేట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యాలి. ప్రభుత్వాలు విధించే సీవరేజ్ సెస్ వృత్తి పన్ను నుండి కుమ్మర వృత్తిని మినహాయించాలి.

ఆదర్శ గ్రామ ప్రదాత కుటుంబానికి సర్పంచ్ ల పరామర్శ

పర్వతగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి)గంగదేవిపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ గ్రామ ప్రదాత కుసం రాజమౌళి ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజమౌళి గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివని, ఆయన మరణం గ్రామానికి తీరని లోటని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆత్మస్థైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్, అన్నారం సర్పంచ్ గాడి పెల్లి మహేందర్, పర్వతగిరి సర్పంచ్ చిదు, కల్లెడ సర్పంచ్ తక్కల్లపల్లి శ్రీనివాస్, ధూపతండ సర్పంచ్ తిరుపతి, పెద్దతండ సర్పంచ్ భూక్య సుశీల తదితరులు పాల్గొన్నారు.

నర్సనగర్ గ్రామ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం,మార్చి12(ప్రజాజ్యోతి): మండలంలోని నర్సనగర్(జాటోత్ తండా) మాజీ సర్పంచ్ ఛత్రు నాయక్ భార్య ద్వాలి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం రోజున పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఉండిలా రాజు,స్థానిక ఉపసర్పంచ్ రామ్ ధన్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల వేళ సన్మానాల పర్వం..

- విద్యాశాఖ అధికారుల తీరుపై విమర్శల వెల్లువ!

చెన్నారావుపేట మార్చి 12(ప్రజా జ్యోతి) పదవ తరగతి పరీక్షలు అంటేనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది. కానీ, చెన్నారావుపేట మండలంలో మాత్రం ఈ పరీక్షల నిర్వహణ పారదర్శకతపై నీలినీడలు ముసురుకుంటున్నాయి. పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ అధికారులకు వరుసగా చేస్తున్న "సన్మానాల" వెనుక అసలు మర్మం ఏమిటనేది ఇప్పుడు మండల వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

›› ఆ 'మర్యాదల' వెనుక మతలబు ఏంటి?

పదో తరగతి పరీక్ష పత్రాలు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న రోజే, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లను పిలిచి సదరు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విందులు, వినోదాలతో కూడిన మర్యాదలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా, మండల విద్యాశాఖ అధికారి (MEO) ని కూడా అదే పాఠశాలలో ఘనంగా సన్మానించి, ఆ ఫోటోలను పత్రికా ప్రకటనల రూపంలో విడుదల చేయడం విస్మయానికి గురి చేస్తోంది. విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఉండాల్సిన అధికారులు, ఇలా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల 'ఆతిథ్యం' స్వీకరించడం వెనుక ఉన్న లోగుట్టు ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

›› గత ఏడాది పాఠం.. ఈ ఏడాది ఎత్తుగడ?

గత సంవత్సరం చెన్నారావుపేట మండలంలో మైక్రో చిట్టీల వ్యవహారాన్ని జిల్లా యంత్రాంగం పసిగట్టి, భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల విద్యార్థికి 10/10 జీపీఏ రాలేదు. ఈసారి ఎలాగైనా అధికారులను మచ్చిక చేసుకుని, అక్రమాలకు తెరలేపేందుకే ఈ సన్మానాల నాటకం ఆడుతున్నారని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

›› పరీక్షల నిర్వహణ బాధ్యత ఉన్న అధికారులు ప్రైవేట్ పాఠశాలల ఆతిథ్యాన్ని ఎలా స్వీకరిస్తారు?

ఇది కేవలం సన్మానమేనా లేక పరీక్షల్లో సహకరించేందుకు ముందస్తు 'ఒప్పందమా'?జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ వ్యవహారంపై ఎందుకు మౌనం వహిస్తున్నారు?ఈ నెల 14 నుండి ప్రారంభం కాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా, ప్రైవేట్ యాజమాన్యాల మోసాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ ని ఉన్నతాధికారులను కోరుతున్నారు. విద్యార్థులందరికీ సమాన న్యాయం జరగాలంటే ఈ సన్మాన పర్వాలపై విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు చెప్పుకొస్తున్నారు.

ఎంఈఓ పాపమ్మకు ఘనంగా సన్మానం

చెన్నారావుపేట మార్చి 12 (ప్రజా జ్యోతి) చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాపమ్మను సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా సేవలు అందించడంలో ఎంఈఓ కీలక పాత్ర పోషించాలని కోరారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తూ తన విధి నిర్వహణలో పాపమ్మ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ అందెం కరుణాకర్ రెడ్డి, మేడి రమేష్‌గౌడ్, బోనగాల రమేష్ తదితరులు పాల్గొని నూతన ఎంఈఓకు శుభాకాంక్షలు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

- కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్

మల్లార్, మార్చి 12 ప్రజాజ్యోతి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొయ్యూర్, మల్లారం, తాడిచెర్ల గ్రామాల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి ప్రదాన సెంటర్లలో కరపత్రాలు అంటించి పంపిణీ చేశారు. స్మార్ట్‌ఫోన్‌ల వాడకం పెరిగిపోయిందని దీంతో సైబర్ నేరగాళ్లు తప్పుడు లింక్‌లు పంపి డబ్బులను మనకు తెలియకుండానే కాజేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత చెడు అలవాట్లు, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాజ్యోతి కథనానికి స్పందన..

పర్వతగిరి పీహెచ్‌సీలో హెల్త్ స్టాఫ్‌కు రివ్యూ సమావేశం

పర్వతగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మండల పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఇటీవల వెలువడిన ప్రజాజ్యోతి వార్తా కథనానికి స్పందనగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష చేపట్టారు. గత నెలలో సిబ్బంది పనితీరును పరిశీలించి, మెరుగుపరుచుకోవాల్సిన అంశాలపై అధికారుల నుంచి తగిన సూచనలు అందించబడినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయాల్సిన ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందికి మరోసారి అవగాహన కల్పించారు. ప్రజలకు ఆరోగ్య సేవలు సమయానికి అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికార యంత్రాంగం సూచించింది. ఈ సమావేశంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు, సూపర్వైజర్లు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

మొక్కజొన్నకు రూ. 2500 మద్దతు ధర ప్రకటించాలి:ఎంసీపీఐ(యు)

- చెన్నారావుపేటలో పార్టీ మండల కమిటీ డిమాండ్.

చెన్నారావుపేట మార్చి 12 (ప్రజాజ్యోతి) యాసంగి మొక్కజొన్న పంటకు క్వింటాకు రూ. 2500 మద్దతు ధర ప్రకటించాలని, నిలిచిపోయిన రైతుబంధు నిధులను తక్షణమే విడుదల చేయాలని ఎంసీపీఐ(యు) పార్టీ డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై గళమెత్తారు.పెట్టుబడులు పెరిగి అప్పుల ఊబిలో ఉన్న రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలి.క్వింటాకు రూ. 2500 ధర ప్రకటించి, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టాలి.మార్క్‌ఫెడ్ కేంద్రాలు లేకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటూ నష్టపోతున్నారు. ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.యాసంగి సాగు మొదలై రెండు నెలలు గడుస్తున్నా రైతుబంధు సాయం అందకపోవడం దారుణం. ప్రభుత్వ సాయం కోసం రైతులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.పెరిగిన ఎరువులు, పెట్టుబడి ధరలకు అనుగుణంగా మద్దతు ధర లేకపోతే రైతులు కోలుకోలేరని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మొర్రి శ్రీను, అశోక్, రాజిరెడ్డి, గోరే మియా తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తి రెడ్డి

గణపురం ప్రజాజ్యోతి మార్చి 12 గణపురం మండలం చెల్పూర్ జరిగిన రామ కృష్ణ వెడ్స్ శ్రావ్య వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి వారి వెంట మండల అధ్యక్షులు నవీన్ రావు జిల్లా కార్యదర్శి జుట్టబోయిన సాంబయ్య సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాణా బస్తాల వితరణ

గణపురం ప్రజాజ్యోతి మార్చి 12 ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి వెంకటేశ్వర్లు, పద్మ దంపతుల 50 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, పద్మ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలుతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు గోశాలకు దాన బస్తాలను అందజేసిన వెంకటేశ్వర్లు, పద్మ దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

ఘనంగా ధర్మారావుపేటలో కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర

గణపురం ప్రజాజ్యోతి మార్చి 12 గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో శ్రీ రామదాసు సేవ సమితి, శ్రీ రామదాసు భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ భద్రాచల సీతారాముల కళ్యాణం సందర్భంగా కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో రామ నామ స్మరణ చేస్తూ శోభాయాత్రను ఘనంగా జరిగింది ఈ సందర్భంగా శ్రీ రామదాసు సేవ సమితి ఉమ్మడి జిల్లా బాధ్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం భక్తుల విశేష ఆదరణతో కొనసాగుతుందని తెలిపారు. అధికారులు, అనధికారులు, పాలక వర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని గ్రామ వీధుల గుండా సాగిన శోభయాత్రకు కుటుంబ సమేతంగా భక్తులు ఎదురువచ్చి మంగళహారతులు ఇచ్చి, నీరాజనం సమర్పించి, పూలు, పండ్లతో స్వాగతం పలికారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు బాపని సాంబయ్య, సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్, భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్, ఉపాధ్యక్షులు దూలం శంకర్ గౌడ్, పనికేలా శివకృష్ణ, వార్డు సభ్యులు ఆరెందల లలిత, శంకరయ్య, గంపల కల్పన కుమార్, మహిళా సమితి అధ్యక్షులు పనికేల వసంత, ఉపాధ్యక్షులు స్వర్ణలత, మంతుర్తి భద్రయ్య, ఆకుల రాజు, తేలు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పైన ఆధారాలు లేని ఆరోపణలు

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ

మల్హార్, మార్చి 12 ప్రజాజ్యోతి మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ పిఎంశ్రీ నిధులు రూ 21 లక్షల రూపాయలు లూటీ జరిగిందని ఆరోపణలు చేస్తున్న కొంతమంది నాయకులు వారి సొంత ప్రయోజనాల కోసం వాళ్లకు సంబంధించిన వాళ్ల సామాజిక వర్గం ఉపాధ్యాయుడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సీటును దక్కించుకోవాలని స్వార్థపూరితమైన ఆలోచనలు చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసరపు నరేష్ మాదిగ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో ఎనిమిది స్కూల్స్ లో పిఎంశ్రీ బడ్జెట్ వచ్చింది కానీ ఏ ఒక్క స్కూలు పైన మీరు ఆరోపణలు చేయకుండా ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పైన చేయడం అనేది సరైన పద్ధతి కాదని అన్నారు. పిఎంశ్రీ నిధులు 2 1 లక్షలు అయితే అందులో సైన్సు ల్యాబ్, ఫస్ట్ ఫ్లోర్ టాయిలెట్స్ నిర్మాణం కోసం 13 లక్షలు ఖర్చువగా ప్రిన్సిపల్ 21 లక్షలు ఎలా ఖర్చు చేస్తారని ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. అలాగే ఎక్స్పోజింగ్ విజిట్కు రూ 2800 ప్రిన్సిపల్ ఒక్కడు ఎలా ఖర్చు పెడతారు మిగతా టీచర్స్ చూస్తూ ఊరుకుంటారా మొత్తం ఎన్ని టూర్స్ ఉన్నాయో అవి అన్ని సక్రమంగానే నిర్వర్తించారు అనే సమాచారం మాకు ఉందని డెవలప్మెంట్ స్పష్టంగా కనిపిస్తుందని ఇలా చాలా కార్యక్రమాలు జరుగుతున్నాయని మాకు సమాచారం ఉందన్నారు. ఇదంతా స్కూల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి చేస్తున్నాడని మాకు సమాచారం ఉంది ఆ వ్యక్తి ప్రిన్సిపాల్ కుర్చీ కావాలనే స్వార్థం కోసం ఇదంతా చేపిస్తున్నాడు అని ఆరోపించారు.

రెయిన్బో యూత్ చేస్తున్న సేవలు ఓర్వలేకే బెంచీలు, నేమ్ బోర్డ్ ధ్వంసం

- బెంచీలు, నేమ్ బోర్డ్ ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని రెయిన్బో యూత్ అసోసియేషన్ హెచ్చరిక
- రెయిన్బో యూత్ అధ్యక్షులు గోరంతల రాజేంద్రప్రసాద్

తరిగొప్పుల మార్చి 12 ప్రజాజ్యోతి : అక్కరాజుపల్లి గ్రామంలో రెయిన్బో యూత్ అసోసియేషన్ మరియు తాటి శ్రీనివాస్ వారి తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామ బస్టాండ్ దగ్గర ఎల్లమ్మ గుడి సమీపంలో బాటసారులు, ప్రయాణికులు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బెంచీలను కొందరు వ్యక్తులు కావాలనే పగలగొట్టడం గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచి ఉద్దేశంతో ఈ బెంచీలు ఏర్పాటు చేసినట్టు సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ప్రజా సదుపాయాలను నాశనం చేయడం చాలా బాధాకరమని అన్నారు. బస్టాండ్ వద్ద ప్రయాణికులు, బాటసారులు కూర్చోవడానికి ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ బెంచీలు ఏర్పాటు చేశామని తెలిపారు. అంతేకాకుండా వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన నేమ్ బోర్డ్‌ను కూడా కొందరు కావాలనే పగలగొట్టడం చాలా దురదృష్టకరమని అన్నారు. గ్రామంలో రెయిన్బో యూత్ అసోసియేషన్ చేస్తున్న సేవలకు ప్రజల నుండి మంచి స్పందన, ప్రజాధారణ వస్తున్నదాన్ని చూసి ఓర్వలేక కొందరు ఇలా వ్యవహరించడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు గ్రామ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని, బెంచీలు మరియు నేమ్ బోర్డ్ పగలగొట్టడం ఎంత వరకు కరెక్ట్ వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్న అని అయన అన్నారు ఇకపై ఇలాంటి పనులు చేయకూడదని గట్టిగా హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ప్రజా సదుపాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందని, గ్రామానికి ఉపయోగపడే పనులను అందరూ కలిసి రక్షించాలని ఆయన కోరారు.

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ

వర్ధన్నపేట , మార్చి 12, ప్రజా జ్యోతి. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం ఈనెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన డా.వన్నాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. గతంలో డా.వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. తన సేవలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్,రామచందర్ రావుకు , రాష్ట్ర నాయకులకు, జాతీయ బీజేపీ నాయకత్వానికి వెంకటరమణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా.వన్నాల వెంకట రమణ బాల్యం నుండి స్వయం సేవక్, శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం, నర్సంపేటలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించినారు. తన 9–10 వ తరగతి లో ముఖ్య శిష్యక్ గా, హై స్కూల్ రోజుల్లో వర్గల్లో ఆర్ఎస్ఎస్ శిబిరాలకు హాజరయ్యేవారు. వెంకటరమణ తండ్రి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు , బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నారు. జన సంఘ్ తదనంతరం.. బీజేపీలో ఉండి ఒక పర్యాయం వర్ధన్నపేట ఎమ్మెల్యేగా సేవలందించారు. వన్నాల వెంకట రమణ వృత్తిరిత్య డాక్టర్. వీరు ఎం.డి.ఎస్, పి.హెచ్.డి దంతవైద్య నిపుణులుగా ప్రొఫెసర్ గా దేశ విదేశాలలో తమదైన విశిష్ట సేవలందించారు. అంతేకాకుండా డా.వన్నాల వెంకట రమణ ఇరవై ఏళ్లుగా వాక్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సుమారుగా 500 కుటుంబాలకు ప్రతీ నెల 10 కిలోల సన్నబియ్యం, తల్లి/తండ్రిని కోల్పోయిన, అనాథ పిల్లలకు తమ చదువులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పాఠశాల, కళాశాల ఫీజులు కడుతూ ఎందరో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పరీక్షా సామగ్రిని అందజేస్తూ పేద విద్యార్థుల చదువుకు ఆర్థికంగా సహకరిస్తు ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తరిగొప్పులలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

తరిగొప్పుల మార్చి 12 ప్రజాజ్యోతి : జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా తరిగొప్పుల మండల కేంద్రంలోని జగ్గయ్యపేట మరియు ఎన్నానాయక్ తండలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కొమరవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ, తమకు ఇళ్లు మంజూరు కావడంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. అదే నాయకత్వంలో ఇళ్లను ప్రారంభించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా తిరునాళ్ళలో రెండవ రోజు మహా (తేరు) ప్రదక్షణ

- మరియ తల్లి ప్రార్థన సహాయం ద్వారా దేవుని దీవెనలు పొందాలి
- ఓరుగల్లు పీఠ పాలనాధికారి డి విజయ్ పాల్ రెడ్డి

వరంగల్ కలెక్టరేట్ మార్చి 12 (ప్రజాజ్యోతి): హన్మకొండ జిల్లా కాజీపేట ఫాతిమా నగర్ లోని ఫాతిమా బృహద్దేవాలయం లో మానసిక శారీరక వికలాంగులకు, రోగులకు ఫాదర్ టి. జోసెఫ్, డి.జోసెఫ్ ఆధ్వర్యంలో స్వస్థత ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 4:30 లకు ఫాతిమా కేథెడ్రల్ దేవాలయంలో ఓరుగల్లు పీఠ పాలనాధికారి డి. విజయపాల్ రెడ్డి తమ సందేశాన్ని అందిస్తూ మరియ తల్లి ప్రార్థన సహాయం ఎంత శక్తివంతమైనదో వివరించారు. అందరూ మరియ తల్లి ప్రార్థన సహాయం ద్వారా దేవుని దీవెనలు పొందాలని అన్నారు. పూజా బలి అనంతరం మరియ తల్లి తేరు తో మహా ప్రదక్షిణను ఫాతిమా నగర్, శౌరి నగర్, దర్గా పురవీధులలో జపమాల ధ్యానం చేస్తూ, దేవుణ్ణి స్తుతిస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం ఫాతిమా మాత బృహదేవాలయం చుట్టూ దివ్య సత్ప్రసాద ప్రదక్షణ నిర్వహించారు. పునీత అంతోని కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మార్చ్ 13 శనివారం రోజున మహోత్సవ ఉత్సవాలు జరగనున్నాయని ఆలయ అర్చకులు తెలిపారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- దేదావత్ వినోదకు 1,75,000 ఎల్వోసీ అందజేత
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి మార్చి 12 ప్రజాజ్యోతి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామానికి చెందిన దేదావత్ వినోద కు ఆరోగ్య చికిత్స నిమిత్తం రూ.1 లక్ష 75 వేల విలువైన ఎల్ఓసి (ఎల్ ఓ సి)ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గురువారం అందజేశారు.అందజేశారు.ఈ (ఎల్ వోసి) పత్రాన్ని వినోద కుమారుడు ఉదయ్ కిరణ్ కు ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అవసరమైన వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇన్ఫోసిస్ వారిచే టీజిఆర్ఎస్ బాలికల పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ

కొడకండ్ల, మార్చి 12 (ప్రజాజ్యోతి): స్థానిక కొడకండ్ల టి.జి.ఆర్ ఎస్ బాలికల గురుకుల పాఠశాలకు ఇన్ఫోసిస్ ప్రతినిధులు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా గురువారం రెండు కంప్యూటర్లను అందించడం జరిగింది. ఇన్ఫోసిస్ ప్రతినిధులు రాపాక స్వాతి నాగరాజు, కేపీ రావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో డిజిటలికరణ, ఆన్లైన్ క్లాసులకు ఈ కంప్యూటర్లను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గతంలో గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్ ను విద్యార్థుల సందర్శనకు సహకారం అందించినందుకు వారికి ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

మంగపేట మార్చి 12 ప్రజాజ్యోతి: మండలంలోని మంగపేట ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొదేం మేనక ఆధ్వర్యంలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో హబీబ్ మెడికల్ షాప్ నిర్వాహకులు యం.డి గఫార్ ఖాన్, మండల కేంద్రానికి చెందిన జవంగుల రవీందర్ తండ్రి కీ,,శే,, జవంగుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామగ్రి పరీక్షా ప్యాడ్స్, పెన్నులు, కంపాస్ బాక్స్లు, ఎరేజర్లు, స్కేల్లను పంపిణీ చేశారు. పది పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షల సమయంలో అందజేసిన విద్యాసామగ్రి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని మండల విద్యాశాఖ అధికారి పొదేం మేనక విద్యా సామగ్రి పంపిణీ దాత యం.డి గఫార్ ఖాన్, జవంగుల రవీందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, నాగేందర్, వెంకటేశ్వర్లు, మాధురి దేవి, వెంకటేశ్వర్ రెడ్డి, సతీష్, అనంతరావు, అనసూయ, సునీత, చంద్రశేఖర్, రాజు, రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మొగుళ్ళ పల్లి ఎస్సై గా సురేష్

ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (ఫిబ్రవరి 12) మొగుళ్ళపల్లి నూతన ఎస్సై గా ఎం సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సై గా పనిచేసిన బొరగాల అశోక్ గణపురం ఎస్ హెచ్ ఓ కు బదిలీ అయ్యారు. ములుగు జిల్లాలో వి ఆర్ ఎస్సై గా పనిచేసిన ఎం, సురేష్ బదిలీపై మొగుళ్లపల్లి కి వచ్చారు, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మాట్లాడుతూ,మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

పదో తరగతి విద్యార్థులకు విజయోస్తు.. విజయమే లక్ష్యం !

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్

పర్వతగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 81 మంది విద్యార్థులకు విజయోస్తు కార్యక్రమాన్ని అదే పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ, ఎస్ఎస్సి ఫలితాలలో తమ పాఠశాల మండలంలో టాపర్గా నిలవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. విద్యార్థులు ఆసక్తి, కష్టపడే తత్వంతో చదివి ఎస్ఎస్సి పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభగలవారని నిరూపించాలని కోరారు. స్టాఫ్ సెక్రటరీ బి. పరశురాములు మాట్లాడుతూ పరీక్షలు పాస్ కావడమే విద్యార్థుల లక్ష్యం కాకుండా, జీవితంలో విజయం సాధించడం ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ. మనోహర్, శాంతి కిరణ్, డాక్టర్ మడత భాస్కర్, డి. రవికుమార్, ఐ. రమేష్ బాబు, పి. అనిల్ కుమార్, డి. రాధాకృష్ణకుమారి, ఎల్. రజిత, ఎం. రాజలక్ష్మి , రేఖ , మౌనిక తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ తెగిపడడంతో జర్నలిస్టులకు గాయాలు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,మార్చి 12. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కన్వెన్షన్ హాల్లో లిఫ్టు తెగడంతో జర్నలిస్టులకు గాయాలైన సంఘటన చోటుచేసుకుంది.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాన్ని కవర్ చేసి లిఫ్ట్ లో జర్నలిస్టులు కిందికి వస్తున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఫస్ట్ ఫ్లోర్లో లిఫ్టు తెగడంతో అందులో ఉన్న జర్నలిస్టుల్లో ఐదుగురు జర్నలిస్టులకు గాయాలు కాగా వెంటనే స్థానిక ఎమ్మెల్యే చొరవతో ఆసుపత్రికి తరలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా శ్రీనివాస కన్వెన్షన్ హాల్ లిఫ్ట్ నిర్మాణం చేపట్టడం,సరైన నిబంధనలు లేక పోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని, వెంటనే జిల్లా అధికారులు స్పందించి శ్రీనివాస కన్వెన్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు తెలిపారు.